www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024
5

వైఎస్ఆర్

డిసిసి ఉపాధ్యక్షులుగా కదిరి ప్రసాద్

ప్రజాశక్తి-కడప

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా కదిరి ప్రసాద్ గౌడ్ నియమితుల య్యారు. ఆయనకు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కదిరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న కదిరి ప్రసాద్

సమ్మె విరమించం..సత్తా చూపిస్తాం

- మైదుకూరు ఎమ్మెల్యే ఆచూకీ తెలపాలంటూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు
- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు
- షోకాజ్ నోటీసులకు రెండో రోజూ సిడిపిఒలకు సమాధాన పత్రాలు అందజేత
- 38వ రోజూ కొనసాగిన అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - మైదుకూరు

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మెను విరమించమని తమ సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని అంగన్వాడీలు అన్నారు. మైదుకూరు, దువ్వూరు ప్రాజెక్ట్ పరిధిలలో వెయ్యి మంది అంగన్వాడీలు 38 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కనీసం ఒక్కసారైనా అంగన్వాడీల మొర ఆలకించడానికి రాకపోవడానికి నిరసిస్తూ మా ఎమ్మెల్యే ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటూ మైదుకూరు అర్బన్ సిఐకి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్, ఎఐటియుసి నియోజకవర్గం నాయకులు శ్రీరాములు, శివరామ్, యూనియన్ నాయకులు ధనలక్ష్మి, భారతి, చెన్నమ్మ, లక్ష్మి, అనురాధ, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తమ డిమాండ్ల కోసం అత్యంత న్యాయబద్ధంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న మైదుకూరు ఎమ్మెల్యే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తమ దగ్గరికి వచ్చి తమ కష్టాలను వినే పరిస్థితి కూడా లేదని ఎమ్మెల్యే ఇంటికి స్వయంగా అంగన్వాడీలు వెళితే కనీసం అటు వైపు కూడా రాలేదని పోలీసుల ద్వార అక్కడి నుండి పంపించి వేశారని, 38 రోజులుగా పదుల సార్లు మైదుకూరుకు వచ్చిన ఎమ్మెల్యేకి అంగన్వాడీల ఆక్రందన వినిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇంతమంది మహిళలు ప్రతిరోజు రోడ్డు మీదికి వచ్చి ఆందోళన చేస్తుంటే కనీసం పరామర్శించడానికి కూడా ఎమ్మెల్యే రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 38 రోజులుగా ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆమరణ నిరాహార దీక్షలకు 15 మంది యూనియన్ రాష్ట్ర నాయకులు సిద్ధపడ్డారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచే నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో కూర్చున్న వారికి ఏదైనా జరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాయప్పా, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, రాజ, రమాదేవి, రామతులసి, అంజనాదేవి, మంజుల, అన్నపూర్ణపాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వమిచ్చిన షోకాజ్ నోటీసుకు బదులుగా రెండవరోజు జవాబుదారితనంగా సమాధాన నోటీసు సిడిపిఒకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.భైరవప్రసాద్ మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాజెక్టులో 315 మంది అంగన్వాడి టీచర్లు మినీ అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఉన్నారని వారందరికీ ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీసులు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు మేరి, వినోదాదేవి, పోరుమామిళ్ల మండల నాయకులు దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ, రేణుక, సుదా, స్వాతి రమాదేవి శ్రీదేవి, అంగన్వాడీలు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ప్రభుత్వం వేతనాల పెంపు హామీ వద్దు జీవో కావాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా, నగర ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, ఎం.పి. అంజనీ దేవి డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 38వ రోజు అంగన్వాడీ సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా అంజనీ దేవి మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్వాడీలకు జూలైలో వేతనాలు పెంచుతామని, విధులోకి చేరాలని ప్రకటన చేశారని మాకు హామీ వద్దు జిఒ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే మేము విధులోకి వస్తామని పేర్కొన్నారు. సంక్రాంతి పండగ సైతం అంగన్వాడీలు రోడ్డుపైన పస్తులతో చేస్తుంటే ముఖ్యమంత్రి కోట్ల రూపాయలు ఖర్చు చేసి పండగ జరుపుకున్నారని పేర్కొన్నారు. కనీసం మా గురించి ఒక్క క్షణమైనా ఆలోచన చేస్తే తీరిక లేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక సభలో రాజకీయ నాయకుడు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాలరు పట్టుకుని అడిగే రోజులు రావాలని చెప్పిన మాటలు గుర్తుకు లేవా అని మండిపడ్డారు. అంగన్వాడీలపై ప్రభుత్వం మొండి వైఖరి వీడి పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

మైదుకూరు : సిఐకి ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు

పోరుమామిళ్ల : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

కడప : కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు

టిడిపిలో లుకలుకలు!

- జిల్లా వ్యాప్తంగా గ్రూపుల పోరు
- ఎవరికి వారుగా ప్రచార హోరు
- నేడు కమలాపురంలో 'చంద్రబాబు' పర్యటన

టిడిపిలో లుకలుకలు పతాకస్థాయికి చేరుకున్నాయి. జిల్లాలోని కడప ఎంపీ స్థానం మినహా మిగిలిన ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గ్రూపుల పోరు నడుస్తోంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు మూడు, నాలుగు గ్రూపులుగా చొప్పన విడిపోయి ఎవరికి వారే యమునా తీరు అన్న సామెత చందంగా మునిగిపోయే నావలా మార్చేశారు. టిడిపి నాయకత్వ విభజన అధికార వైసిపికి కలిసి రావడం 15 ఏళ్లుగా పరిపాటిగా మారడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితులు జిల్లా కేడర్‌ను గందరగోళంలోకి నెట్టింది. కీ.శే మాజీమంత్రి బిజీవేముల వీరారెడ్డి మరణానంతరం కడప జిల్లాలో టిడిపికి సమర్థమైన నాయకత్వం కొరవడింది. ఫలితంగా టిడిపి బలం క్రమేణా గల్లంతైనడం సబబుగా ఉంటోందని చెప్ప వచ్చు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో జిల్లాలోని కమలాపురంలో రా..కదలిరా పేరుతో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు శుక్రవారం పర్యటన నేపథ్యంలో కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప టిడిపిలో అసమ్మతి తారాస్థాయికి చేరింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి అధిష్టానం చోద్యం చూస్తుండడం కేడర్‌లో గందరగోళం నెలకొంది. టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి నియామకం, టికెట్ కేటాయింపుల వ్యవహారంలో ఆర్.మాధవిరెడ్డి వర్సెస్ లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు మధ్య ట్రయాంగిల్ ఫైట్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అసెంబ్లీ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబును పిలిపించుకుని మాట్లాడినప్పటికీ ఫలితంగా లేకుండాపోవడం గమనార్హం. మైనార్టీ నియోజకవర్గంలో ముస్లిమేతరులకు టికెట్ కేటాయిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిముల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉంది. పైగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోటలో ఇలా చేయడం విస్తృతంగా ప్రచారం అయ్యే అవకాశాలు తీసిపారేయలేని అంశంగా మారుతుందని చెప్పవచ్చు. టికెట్ కేటాయింపు విషయంతో ముగ్గురు నాయకులతో చర్చించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు కడప టికెట్ తమకే వస్తుందనే ధీమాతో ఎవరికి వారుగా ప్రచారం చేసు కుంటుండడం చర్చనీ యాంశంగా మారింది. కమలాపురం అసెంబ్లీ పరిధిలోని ఇన్‌ఛార్జికి తలనొ ప్పులు తప్పడం లేదు. ఒకవైపు ప్రముఖ వైద్యులు కృష్ణకిషోర్‌రెడ్డి, మరోవైపు పుర ప్రము ఖులు సాయినాథ్‌శర్మతోపాటు మధ్యలో నేను సైతం అంటూ మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కాచుకుని కూర్చుని కొనసాగుతుండడం ఆసక్తికరంగా మారింది. మైదుకూరు టికెట్ రేసులో ఇన్‌ఛార్జి పుట్టాకుతోడు మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పేరు వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా కేడర్‌లో గందరగోళం కొనసాగుతోంది. ఉదాహరణకు ఒక్క బి.మఠం మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసిపికి సుమారు ఐదు వేల మెజార్టీ లభించిన సంగతి తెలిసిందే. ఇటువంటి చోట ప్రతిపక్ష టిడిపికి నాయకత్వ సమస్య కొరవడింది. ఫలితంగా అక్కడ మెజార్టీ సాధించడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రొద్దుటూరులో క్వాండ్రాగుల్ ఫైట్ రసవత్తంగా నడుస్తోంది. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్, సీనియర్ నాయకుడు వరదరాజులరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, సిఎం సురేష్‌నాయుడు మధ్య హోరాహోరీ టికెట్ పోరు నడుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ముగింట అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేతో పోటాపోటీగా రాజకీయం చేయడం సమస్యగా మారింది. ముగ్గురి మధ్య సయోధ్య నెలకొల్పితే రాజకీయంగా పోటాపోటా రాజకీయం నడిచే అవకాశం ఉంది. జమ్మలమడుగులో ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పాదయాత్ర హల్‌చల్ చేస్తో ంది. టికెట్ కేటాయింపు విషయంలో స్పష్టత కొరవడింది. తన చిన్నాన్న మాజీమంత్రి ఆదినారాయణరెడ్డి సీన్‌లోకి వస్తే పరిస్థితిమిటనే అభద్రత మధ్య రాజకీయం నడుస్తోంది. బిజెపి తరపున పోటీ చేస్తే తమ భవిష్యత్ ఏమిటనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పులివెందులలో బి.టెక్ రవిని ఇన్‌చార్జిగా ప్రకటిం చడం వరకు బాగుంది. కానీ నియో జకవర్గంలోని గ్రూపుల సంగతిని విస్మరించారు. గతంలో వైసిపికి గట్టి ప్రత్యర్థిగా ముద్రపడిన ఎస్.వి సతీష్‌రెడ్డిని విస్మరిం చడం బలహీ నతగా మారనుంది. ఎమ్మెల్సీ రాంగో పాల్‌రెడ్డి మినహా దిక్కు లేని పరిస్థితి నెలకొంది. బద్వేల్‌లో కీ.శే బిజీవేముల వీరారెడ్డి మనవడు రితేష్‌రెడ్డి పాద యాత్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్‌సి రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో ఆయన పోటీ చేయడానికి అవకాశం లేదు. బద్వేల్ నియోజక వర్గంలో మూడు, నాలుగు గ్రూపుల పోరు కొనసాగుతోంది. ఇందులోనూ ఈయ నకు బద్వేల్, పోరుమామిళ్ల, కలసపాడు మండలాల్లో పట్టు లేకపోవడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో టిడిపి టికెట్ ఇరిగేషన్ ఉద్యోగి రోశయ్య పేరును ప్రచారంలో పెట్టడం వరకు బాగానే ఉంది. కానీ మూడు, నాలుగు గ్రూపుల మధ్య సయోధ్య నెలకొల్పాల్సిన అవసరం ఉం ది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో ప్రతిపక్ష టిడిపి అధ్యక్షులు చంద్ర బాబు ఏమేరకు దిశానిర్దేశం చేయనున్నారనే అంశంపై ఫలితాలు ఆధార పడి ఉంటాయని చెప్పవచ్చు. ఏదేమైనా ప్రతిపక్ష టిడిపి కేడర్‌లో ఆత్మ స్థైర్యం నెలకొల్పడానికి గట్టిగా కాయకల్ప చికిత్స చేయాల్సిన అవసరం ఉరుముతోంది.

రేపు జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు

- సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు పిలుపు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట వ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు 38 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. విజయవాడలో నిరవధిక దీక్ష చేపట్టిన సందర్భంగా వారికి సంఘీభావంగా 20వ తేదీ జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు మనోహర్, ఎల్.నాగసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని తెలిపారు. 38 రోజులుగా సమ్మె చేస్తూ ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం అన్యాయమని తెలిపారు. మహిళా సాధికారిత అని చెప్పి మహిళలు పోరాటం చేస్తే అంగన్వాడి మహిళలను పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. గత నెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న జీతం పెంచకపోవడం ఘోరమని తెలిపారు. అంగన్వాడీల పట్ల చిన్నచూపు తగదన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్వాడీల జీతాలు పెంచి సమ్మెను నివారించాలని కోరారు. షోకాజ్ నోటీసులతో బెదిరించడం ఇంతకన్నా దారుణంగా లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వారికి మద్దతుగా 19న స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టాలి, 20న జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, జిల్లా కోశాధికారి బి.లక్ష్మీదేవి, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

విశ్వ నాయకుడు అంబేద్కర్

- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి-కడప

విశ్వ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ఈ నెల 19వ తేదీన 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి విజయవాడలో ఆవిష్కరించనున్న సందర్భంగా బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక వర్గం నీకే సంబంధించిన నాయకుడు కాదని భారత జాతి గర్వించదగ్గ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెసి జి.గణేష్ కుమార్, నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ సునీల్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ ఇబ్రహీమ్ మియా, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

'ఓటు హక్కును కోల్పోనున్న యువత'

ప్రజాశక్తి-కడప అర్బన్

కొత్తగా ఓటు హక్కు కోసం 18 ఏళ్లు నిండిన యువత అధికారుల నిర్వాకం వల్ల ఓటు హక్కును కోల్పోనున్నారని కడప అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న సంఘ సేవకులు సలావుద్దీన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత ఈ నెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. పేరు, ఇంటి అడ్రస్ మార్పులు చేర్పుల కొరకు కూడా దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. కింది స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్ల నమోదు చేసుకున్న వారంతా ఓటు హక్కు కోల్పోనున్నారని పేర్కొన్నారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులు సెక్రటరీలనే బిఎల్‌ఒలుగా నియమించడంతో కొందరు సచివాలయంలోనే కూర్చోని కార్యకలాపాలు మొదలెట్టడం, నమోదు చేసుకునేందుకు సమయమున్నా లేదని నమోదు కోసం వచ్చిన వారికి స్పందించకుండ నిలక్ష్యం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 22న కొత్త సవరణ జాబితాను విడుదల చేయనుందన్నారు. అందులో కొత్తగా నమోదు చేసుకున్న వారికి ఓటు లేకుండా పోతే బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు. ఈ తప్పు ప్రభుత్వానిదా?, ఎన్నికల కమిషన్‌దా?, లేక నిర్లక్ష్యంగా వ్యవహరించిన సచివాలయ అధికారులుదా? అని ప్రశ్నించారు.

మాట్లాడుతున్న సలావుద్దీన్

నేడు యుటిఎఫ్ నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ పిలుపు మేరకు కడప మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టర్ వరకు ర్యాలీ నిరసన ప్రదర్శన ఈ నెల 19న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. గురువారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి అధికారంలోకి రాకముందు ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు బకాయి పడ్డ ఆర్థిక బకాయిలను సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ న్యాయబద్ధమైన ఆర్థిక బకాయిల చెల్లింపు చేయకుండా ఉద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారని ఆరోపించారు. దీనికి నిరసనగా చెవిలో పూలతో శుక్రవారం ఉదయం 10 గంటల కు కడప మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ డిఇఒ కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, శివశంకర్, జావిద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీరాజా

ఫిబ్రవరి 10 నుంచి దేవునికడప బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేవునికడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. 9వ తేదీ సాయంత్రం 6 నుంచి 8 వరకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 15 ఉదయం 10గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం ఉంటుంది. 16న మధ్యాహ్నం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.18న ధ్వజావరోహణం ఉంటుంది. 19న పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

మధ్యంతర భృతి ప్రకటించండి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సికి సంబంధించిన మధ్యంతర భృతి ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని వివిఆర్ ఎస్‌టియు భవన్‌లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిటీని నియమించి 6 నెలలు దాటినా ఇంత వరకు కార్యకలాపాలు మొదలు పెట్టలేదని చెప్పారు. పిఆర్‌సి కమిషన్‌కు సిబ్బందిని నియమించలేదని తెలిపారు. ఈవిధమైన చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాష, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యం రాజు, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, ఆదినారాయణరెడ్డి, సంగమేశ్వరరెడ్డి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పోరుమామిళ్ల : మాట్లాడుతున్న ఎంపిడిఒ వరప్రసాద్‌రావు

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి-పోరుమామిళ్ల

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు చాలా అవసరమని ఎంపిడిఒ వరప్రసాద్ రావు, ఉప మండల అధ్యక్షులు సి.బాష పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయాల సముదాయంలోని స్త్రీశక్తి భవన్‌లో జిపిడిపిపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, పంచాయతీ విస్తరణాధికారి మమతాబ్ యాస్మిన్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు పంచాయతిల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆదాయ వనరులను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందించే నిధులను సమర్థంగా వినియోగించు కోవాలన్నారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ నారాయణ బాబు, రవీంద్రరెడ్డి పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **చెన్నూరు :** మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి గ్రామ పంచా యతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ మండల అధికారులు, సచివాలయ సిబ్బంది ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని 2024-2025 ఆర్థిక సంవత్స రానికి సంబందించిన ప్రణాళికలు త్వరగా తయారు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.సుబ్రమణ్యం శర్మ, ఇపిఆర్‌డి జి.సురేష్ బాబు, ఇతర మండల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు మహిళా విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపి జెఎసి అమరావతి మహిళా జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కె.కె.కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కడప రెవిన్యూ భవన్‌లో ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమావేశం నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదరరావు, మహిళా చైర్‌పర్సన్ లక్ష్మి, అసోసియేట్ చైర్ పర్సన్ శివకుమారి, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి పావని పాల్గొంటారని పేర్కొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం : కలెక్టర్

ప్రజాశక్తి-కడప

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రాయితీ విధానం వల్ల లక్షలాది మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎస్‌పిఐ లబ్దిదారులకు తొలి దఫా వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ డి.సుధా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి.శివ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర పిఆర్ అండ్ ఆర్డీ సాల హాదారు నాగార్జునరెడ్డి, జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాలోని 33,046 మంది ఎస్‌హెచ్‌జి హౌసింగ్ లబ్దిదారులకు మంజూరైన రూ.3,33,18,590 మొదటి దశ రుణ రాయితీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో కలెక్టర్ అతిథులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ విజయ్ రామరాజు

రోడ్డు నిర్మాణానికి అనుమతి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణంలోని హచ్ టవర్ వీధిలోని ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక గుంతలతో అధ్వానంగా ఉండేది. దీనిపై 'ప్రజాశక్తి' దిన పత్రికలో 'సమస్యలు ఎప్పటికి తీరేనో' అనే శీర్షికన కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. నూతన రోడ్డు నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. గురువారం నూతన రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారుల నుండి అనుమతులు అందాయని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి హచ్ టవర్ వీధిలో రూ.22.30లక్షలతో 250 మీటర్ల మేర సీసీ రోడ్డు, రూ.13.31 లక్షలతో 150 మీటర్ల మేర డ్రైన్ నిర్మాణానికి అనుమతులు అందినట్లు తెలిపారు. పది రోజుల్లో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. త్వరితగతిన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి అనుమతులు రావడంతో ఆ ప్రాంతవాసులు మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్వానంగా ఉన్న టవర్ వీధి రోడ్డు

గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని పూసలు కొట్టాల గ్రామంలో రామాలయం ప్రహరీ నిర్మాణానికి గురువారం స్థానిక వైసిపి మండలం నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అయోధ్య ఆలయ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ మొత్తాన్ని గ్రామంలోని గుడికి అందజేయనున్నట్లు నాగేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు గ్రామానికి వెళ్లి పరిస్థితిని చూసి సమస్యను పరిష్కరిస్తామని నాయకులకు చెప్పారు. అనంతరం గ్రామంలో కొన్ని రోజులు క్రితం ఆత్మహత్య చేసుకున్న కొరివి సురేష్ కుటుంబసభ్యులకు రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మండలం పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, వైసిపి నాయకులు వీరారెడ్డి, కోరా చంద్రఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

కులగణనకు ప్రత్యేకాధికారుల నియామకం

చాపాడు : మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం నుంచి నిర్వహించే కులగణన కార్యక్రమానికి మండలస్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించినట్లు ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. పది రోజులపాటు గ్రామాల్లో కులగణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే కోసం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ప్రజలు వాలంటీర్లకు వివరాలు తెలిపిన తర్వాతే ఇకెవైసి వేయాలన్నారు. సిబ్బందికి ప్రజలు సహకరించి కులగణన కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపిడిఒ కోరారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - మైదుకూరు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా ఆచార్యులు డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా గురువారం నంద్యాల రోడ్డులోని విఆర్ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం, అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో యోగ విద్యపై అవగాహన కల్పించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించి యూత్ ఫర్ పీస్ డే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగ విద్య సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతత, ఆరోగ్యంతోపాటు ఏకాగ్రత, దీర్ఘకాలిక జబ్బులను కూడా అదుపు చేయవచ్చునని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ శీలం వెంకటరాముడు, ప్రిన్సిపల్ బండి తిరుమలేష్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవిశెట్టి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ మద్దిలేటి రెడ్డి, వాగ్దాడం శివశంకర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. గురువారం వేంపల్లె గ్రామంలోని 25 కుటుంబాలు నామా నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగధనుల, దేశభక్తుల పార్టీ అన్నారు. అసలైన ప్రజాస్వామిక, లౌకికవాద పార్టీ అన్నారు. ఇలాంటి పార్టీలో చేరిన వారు గర్వపడాలని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి పిసిసి పగ్గాలు చేపట్టడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విధంగానే ఎపిలో కూడా రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెసు పార్టీలో చేరిన వేమా నారాయణ, రామకృష్ణ, మణికంఠ, సాయిరాం, చిన్న, రబ్బాని, సంతోష్, వినీత్, దీపాక్, మస్తాన్, జనార్దన్‌రెడ్డి, ధనుష్, బ్రహ్మయ్య, రాజన్, శ్రీనును తులసిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రేపు ఇడుపులపాయకు షర్మిల రాక

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయకు ఈనెల 20న మధ్యాహ్నం 3గంటలకు కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల రానున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నెల 21న విజయవాడలో పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో వస్తున్నట్లు తెలిపారు. ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి ఆమె నివాళులర్పించి, అనంతరం విజయవాడకు తరలి వెళ్లనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు.

Union Bank of India (A Government of India Undertaking)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చింతకుంట శాఖ, చింతకుంట (గ్రా), దువ్వూరు (మం), వైఎస్ఆర్ కడప జిల్లా-516172, సంప్రదించాల్సిన నం. 8297186554

తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం కొరకు ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులుకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, రుణ ఖాతాలో వారి బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందారు. వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపిన నోటీసులు డెలివర్‌కాకుండానే బ్యాంకుకు వెనుదిరిగినవి, కావున బకాయిలను మరియు ఇతర చార్జీలను 05.02.2024న లేదా ముందుగా చెల్లించి మరియు తాకట్టుపెట్టిన ఆభరణాలను విడిపించుకోవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినట్లైతే, 06.02.2024న లేదా ఏదేని ఇతర సౌలభ్యమైన తేదీన ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే బ్యాంకు యొక& సరైన నిర్ణయం ప్రకారం సా॥ 4గం.లకు సదరు ఆస్తులను విక్రయిస్తుంది.

క్ర.సం.	రుణం తేది	రుణం నంబరు	రుణగ్రహీత పేరు & చిరునామా
1	01/03/2023	040726540000140	శ్రీ తప్పెట శంకర్ రెడ్డి, తండ్రి సుబ్బిరెడ్డి, గడ్డమాయపల్లి గ్రామం, కడప జిల్లా-516172.

తేది: 17.01.2024 సం/- బ్రాంచి మేనేజరు

ఎండుతున్న వరి.. దిగాలుగా రైతు

ఎండు దశకు చేరుకుంటున్న వరిపైరు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కుందూ, పెన్నా పరివాహక ప్రాంతాల్లో వేసవి పంటగా సాగుచేసిన వరి పంట ఎండు దశకు చేరుకుంటోంది. రైతులు తెలిపిన మేరకు.. డిసెంబర్ చివరి వారంలో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం మూడో వారానికి వచ్చిన తర్వాత పంట పూర్తిగా ఎండిపోతోంది. నక్కలదిన్నె, ఎస్.ఓబాయపల్లి గ్రామాల్లో రెండవ కారుగా రైతులు సాగు చేసుకున్న వరి పైర్లు నిలువునా దెబ్బతింటున్నాయి. పంట సాగు చేసి రెండు వారాలైన తర్వాత వరి నాట్లు నాటినట్లే నిలువునా చచ్చి, కుళ్లిపోతున్నాయి. మొదటి కారులో మంచి దిగుబడులు వచ్చినా, వరి పంట రెండవ కారులో సాగు చేసిన రెండు, మూడు వారాల్లో దెబ్బతినడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. జై శ్రీరామ్ రకం వరి రెండవ కారులో ఎండలను తట్టుకొని బాగా పండుతుందని సాగు చేశామని రైతులు చెబుతున్నారు. నక్కలదిన్నె గ్రామానికి చెందిన వెలుగు రమణారెడ్డి అయిదు ఎకరాలు, శేఖర్‌రెడ్డి మూడు ఎకరాలు, జకరయ్య 10 ఎకరాలు, మల్లికార్జున్‌రెడ్డి అయిదెకరాలు, ఇతర రైతులు మరో 50 మంది సాగుచేసిన దాదాపు 2వందల ఎకరాల్లో వరి పైర్లు దెబ్బతింటున్నాయి. ఇప్పటికే పలువురు రైతులు పొలాలను దున్నేయగా మరికొంత మంది రైతులు ఏమి చేయలేని స్థితిలో వివిధ రకాల పురుగు మందులు కొడుతూ పంట బాగు పడుతుందని వేచి చూస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి మ్యాగీ మాట్లాడుతూ రెండవ కారు వరి పంట దెబ్బతింటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సమస్యను వ్యవసాయ శాస్త్రవేత్తలకు వివరించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

భూమిలో వేడి, వైరస్‌తోనే..

రెండు వారాల క్రితం ఐదు ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. పంట పూర్తిగా ఎండిపోతోంది. పంటకు వైరస్ సోకడం, భూమిలో వేడి ఎక్కువ అయి ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి సాగుచేసిన పంట గతంలో ఎన్నడూలేని విధంగా ఎండిపోతుండడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదు. వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట ఎండిపోతున్నందుకు కారణాలను తెలియజేసి పంట చేతికి వచ్చేలా చూడాలి.

- వెలుగు రమణారెడ్డి, రైతు, నక్కలదిన్నె, చాపాడు.

'చంద్రబాబు సభను జయప్రదం చేయండి'

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రా.. కదలిరా.. కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు శుక్రవారం కమలాపురంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కోరారు. గురువారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధాన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, అభిమానులు, దేవగుడి కుటుంబ అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణ, జమ్మలమడుగు మండల భాద్యులు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు హనుమంతు నాయక్, ఎస్సి సెల్ నాయకులు జయచంద్ర, బిర్రు నెల్సన్, రామచంద్ర, దువ్వూరు మురళి, పొన్నతోట బ్రదర్స్ శ్రీను, మల్లికార్జున పాల్గొన్నారు. **ఖాజీపేట :** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కమలాపురంలో నిర్వహించనున్న రా... కదిలి రా.. కార్యక్రమ బహిరంగసభకు టిడిపి శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్షిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కమలాపురంలో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. **పులివెందుల రూరల్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కమలాపురంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీటెక్ రవి పిలుపునిచ్చారు. ఆ మేరకు కమలాపురానికి సంబంధించి పరిశీలకులతో పార్టీ కార్యాలయంలో చర్చించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పులివెందుల నియోజకవర్గ అన్ని మండలాల కన్వీనర్లు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శుక్రవారం కమలాపురంలో నిర్వహించు బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ శివాంజనేయులు, తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్దె మురళి కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆ పార్టీ నేతలు ఎమ్మెల్సీ రామచంద్రయ్య, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవి, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరిప్రసాద్, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జిపి గుర్రప్ప, అమీర్, కాసిం, సుధాకర్ యాదవ్, బి. శ్రీధర్ వెంకటేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బిధనంచెర్ల వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు మారెడ్డి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. **ముద్దనూరు :** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు శివ రామిరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్ యాదవ్, రామకృష్ణారెడ్డి, మాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, నటసార్వ భౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఆ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. టిడిపి మండలం అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పిహెచ్‌సిలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జానకిరామ్ నాయుడు, నంద్యాల సుబ్బయ్య యాదవ్, రమేష్ నాయుడు, హబీబ్, పిచ్చి నాయుడు, భూమాయపల్లె సర్పంచ్ కొంగాని వెంకట సుబ్బయ్య యాదవ్, రాష్ట్ర మైనారిటీ నాయకులు కమలాపురం ఫరూక్ అహ్మద్, వెంకటయ్య యాదవ్, పల్లె గంగాధర్, కొమ్మలూరు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. **వేంపల్లె :** ప్రపంచ నలుమూలల తెలుగు ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం వేంపల్లెలో వేర్వేరుగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, బాలస్వామిరెడ్డి, తెలంగాణ వలి, పివి రమణ, గొటూరు నాగభూషణం, పాపిరెడ్డి, పూల అల్లాబకష్, ఇలియాస్, మహబూబ్ షరీఫ్, రామసుబ్బారెడ్డి, యాసిన్, రాహుల్, మాబువల్లి, సంటెన్న, తిప్పారెడ్డి, సుధాకర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఆర్‌వి రమేష్, కృష్ణారెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ రమణ, కొండయ్య, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాత సీనియర్ ఎన్టీఆర్ అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథ్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు రామకృష్ణ, జంబాపురం రమణారెడ్డి, దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి, డాక్టర్ హనుమంతు నాయక్ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పులివెందుల పార్టీ కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **ఎర్రగుంట్ల :** పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ వర్ధంతిని టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, బాలాజీ నిరాశ్రయుల ఆశ్రమంలో రోగులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, దాసరి రాజారెడ్డి, రమేష్ నాయుడు, శివారెడ్డి, రమేష్ రెడ్డి, నాగేశ్వరరావు, జంగం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను నిలదీసిన స్థానికులు : ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయతీ పరిధిలో బుధవారం సాయంత్రం 4వ కౌన్సిల్ వార్డులో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని స్థానికులు నిలదీశారు. పది రోజుల క్రితం 4వ వార్డులోని ఎర్రగుడిపాడు రస్తాలో కొద్ది భాగం సీసీ రోడ్డు నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఈ కొద్దిభాగం రోడ్డు వేయడంతో రోడ్డు ఎత్తు వచ్చింది. పైనుండి వచ్చే నీరంతా ఇక్కడే నిలుస్తోందని, స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, ఓ వైపు నుండి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తూ రావాలని రోడ్డు నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అప్పటికే ఎమ్మెల్యేకు కూడా సమస్యను వివరించినట్లు స్థానికులు తెలిపారు. అయినా కూడా రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పడంతో స్థానికులకు ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆనాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ 'మీ ఓట్లు వద్దు.. మీ వీధి వద్దు.. రోడ్డు వేసేది వేసేదే' అంటూ దబాయించారని స్థానికులు పేర్కొన్నారు. ఇలా ఉండగా నూతన రోడ్డు నిర్మాణం చేసిన మొదటి రోజే రోడ్డుపై నీరు ఎటూపోలేక నిలవడంతో స్థానికులు మళ్లీ రోడ్డు ఎక్కారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు సర్దిచెప్పి ఎలాగోలా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అదే వీధిలోకి వచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేను నిలువరించారు. ' మీ ఓట్లు వద్దు.. మీ వీధి వద్దు అన్నావు ఇప్పుడెందుకు వస్తున్నావు' అంటూ దాసరి రంగారెడ్డి అనే వృద్ధుడు ఎమ్మెల్యేను నిలదీశాడు. ఆగ్రహించిన ఎమ్మెల్యేవృద్ధుడిపై చెయ్యి ఎత్తడంతో చిన్నపాటి ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఆ క్రమంలో ఎమ్మెల్యే మెడలోని పార్టీ కండువా కింద పడడంతో ఆయన అనుచరులు వృద్ధుడ్ని కొట్టినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు జోక్యం చేసుకొని సమస్యను సర్దుమనిచ్చి, అందరిని పంపించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు కరుణాకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాసరి రంగారెడ్డి, ఆయన కుమారుడు లోకేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. వీరిపై నాన్‌బెయిల్ కేసు నమోదు చేశారు. దీనిపై సిఐ ఈశ్వరయ్యను వివరణ కోరగా.. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అడ్డుకున్నారని ఆయన వ్యక్తిగత సహాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE I ADDL DISTRICT JUDGE KADAPA
I.A.No. 878/2021
I.A.No. 681/2021
I.A.No. 394/2020
A.S.No. 25/2020

1. Yerrasani Prathapa Reddy, S/o Late Subba Reddy, aged about 50 years, Hindu, Agriculture.
2. Yerrasani Pulla Reddy, S/o Late Subba Reddy, aged about 46 years, Hindu, Agriculture
Both are Residents of Upparapalli Village, Chennur Mandal, Kadapa District.
...Petitioners/Petitioners/Appellants
Vs
12. B.Satish Reddy, S/o Chennakrishna Reddy, aged about 35 years, Hindu, D.No. 3-2-79, Brama hanaVeedi, Pulivendula Mandal, Kadapa District.
...Respondents/Respondents/Respondents

NOTICE TO RESPONDENT NO.12

పై దావాలో Petitioners O.S.No.51/2007 Principal Senior Civil Judge Court, Kadapa వారు ఇచ్చిన decree & Judgment పైన పై కోర్టులో పై Appeal దాఖలు చేసి ఉన్నారు. సదరు appealలో పి.సుబ్బమ్మ మరియు బి.లక్షుమ్మ చనిపోయినందున వారి వారసులను చేరుస్తు పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 06.02.2024న ఉన్నది. కావున మీరు 06.02.2024న ఉదయం 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్న యడల వకీలు ద్వారా కాని లేదా స్వయముగా గాని పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of Court//
P.RAJENDRA PRASAD
Advocate for Petitioners
Kadapa.

IN THE COURT OF THE I ADDL DISTRICT JUDGE KADAPA
I.A.No. 877/2021
I.A.No. 547/2021
A.S.No. 25/2020

1. Yerrasani Prathapa Reddy, S/o Late Subba Reddy, aged about 50 years, Hindu, Agriculture.
2. Yerrasani Pulla Reddy, S/o Late Subba Reddy, aged about 46 years, Hindu, Agriculture
Both are Residents of Upparapalli Village, Chennur Mandal, Kadapa District.
...Petitioners/Petitioners/Appellants
Vs
12. B.Satish Reddy, S/o Chennakrishna Reddy, aged about 35 years, Hindu, D.No. 3-2-79, Brama hanaVeedi, Pulivendula Mandal, Kadapa District.
...Respondents/Respondents/Respondents

NOTICE TO RESPONDENT NO.12

పై దావాలో Petitioners O.S.No.51/2007 Principal Senior Civil Judge Court, Kadapa వారు ఇచ్చిన decree & Judgment పైన పై కోర్టులో పై Appeal దాఖలు చేసి ఉన్నారు. సదరు appealలో పి.సుబ్బమ్మ మరియు బి.లక్షుమ్మ చనిపోయినందున వారి వారసులను చేరుస్తు పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 06.02.2024న ఉన్నది. కావున మీరు 06.02.2024న ఉదయం 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్న యడల వకీలు ద్వారా కాని లేదా స్వయముగా గాని పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of Court//
P.RAJENDRA PRASAD
Advocate for Petitioners
Kadapa.



పార్టీలో చేరినవారితో భూపేష్‌రెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు. గురువారం ఉదయం వాటర్ ట్యాంక్ కాలనీలో పది కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారు సముద్రాల సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, జయరాముడు, రామకృష్ణ తదితరులున్నారు.

స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా ఉండాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరులో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా పోలీస్ అధికారుల చర్యలు ఉండాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి కోరారు. వారం రోజుల నుండి పోలీసులు బంగారు అంగళ్ల సముదాయంలో పలువురిపై తనిఖీలు చేసి వారి వద్ద నుండి రూ.లక్షల్లో నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ విధానంతో వ్యాపారులు పలు ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో గురువారం పోలీస్ అధికారులు, వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, సమాన్యుల పక్షాన అధికారులకు చేతులు జోడించి విన్నవించుకుంటున్నానని తెలిపారు. పోలీస్ అధికారుల దినచర్యల్లో భాగంగా వారి చర్యలు జనజీవనం స్థంభించేలా ఉందన్నారు. అంగళ్లలోకి దూరి పోలీసులు నగదును స్వాధీనం చేసుకునే పరిస్థితి తగదన్నారు. ఎన్నికల చట్టం మేరకు అధికారులు విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అత్యుత్సాహం కూడదన్నారు. వ్యాపారులకు సంఘీభావంగా వారి కష్టాల్లో చివరిదాకా ఉంటానని రాచమల్లు అన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సిఐలు, బంగారు వ్యాపార సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

లక్ష్మీదేవి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు లక్ష్మీదేవి సేవలు మరువలేనివని సహచర సభ్యులు డాక్టర్ జె.రాజేంద్ర ప్రసాద్, బి.పద్మావతి కొనియాడారు. గురువారం స్థానిక నాగులకట్టలోని లక్ష్మీదేవి పార్థివదేహానికి వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమె అంకితభావంతో బాలల కోసం విశేషకృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి ఆమెకు కమిషన్ సభ్యురాలుగా నియమించి గౌరవం కల్పించారన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు ప్రొద్దుటూరు అర్బన్, జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒలు రాజేశ్వరి దేవి, హైమావతి, కడప జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది సునీత, మహేష్, యూనస్ బాషా, రమేష్ నివాళులర్పించారు.

లబ్ధిదారుల వివరాలు తెలపాలని వినతి

ప్రజాశక్తి - వేంపల్లె

లబ్ధిదారులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూముల వివరాలను తెలపాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. ఆ మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి టిడిపి నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం కింద డికెటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారుల వివరాలు, రోడ్డు విస్తరణకు చెందిన పరిహారాలు, మదీనాపురం కాలనీకి చెందిన భూమి వివరాలు ఇవ్వాలని కోరామన్నారు. రోడ్డు విస్తరణ పనుల పరిహారంలో అవినీతి జరిగినట్లు ఆరోపించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, జబిబుల్లా, మల్లంగి పాపిరెడ్డి, పాములూరు చంటి, అబ్దుల్, షేక్ పీరా సాహెబ్‌తోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన

ముద్దనూరు : మండలం లోని కొర్రపాడు గ్రామంలో సాగుచేసిన వేరు శనగ పంటను గురువారం ఎఒ వెంకటకృష్ణారెడ్డి పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో త్రిప్స్, రసం పీల్చు పురుగుల ఉధృతి, ఇనుప ధాతువు లోపం కనిపిస్తోందన్నారు. వీటి నివారణకు పిప్రోనిల్ 2 ఎంఎల్ మందును 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అవసరం మేరకు పురుగు మందులను వాడుకోవాలన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కడప జిల్లా, కడప మండలం, డోర్ నెం: 8/1545, అగాడి స్ట్రీట్‌లో నివాసం ఉంటున్న చబూక్ శవార్ మహమ్మద్ యూసుపు గారి కుమార్తె చబూక్ శవార్ శాజియా ముస్కాన్‌కి చెందిన పాస్ పోర్ట్ ఈనెల రెండవ తేదీన ఇల్లు మారుతున్నప్పుడు నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ **G3234975** పోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు గాని 7386898024 మొబైల్ నెంబర్‌కు గాని తెలుపగలరు.

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE, KADAPA
G.W.O.P.No. 50 of 2023
(In the matter of obtaining permission with regard to the sale of property of minor share of Pernapati Dheeraj)

1)Pernapati Jahnavi, W/o late Pernapati Kanchana Simha, Age: 41 Years, Occ.: House wife,
2)Pernapati Dheeraj, S/o late Pernapati Kanchana Simha, aged 16 years, Occ.: Student,
3) Pernapati Prabhavathi, W/o late Subbanachari, aged 59 years, Occ.: House wife
All are residing at D.No.: 45/227, Balaji Nagar, Kadapa city.
...Petitioners
Vs
-NIL-
...Respondent

NOTICE

The above petitioners are filed the above petition to declare as guardian to the person and property of the share of said her minor son. If anybody has objection they may appear on 29-01-2024 by 10:30 A.M. before the above Court and raise the objections. Otherwise orders will be passed according to law.

SCHEDULE

Kadapa District, Kadapa Urban Sub District, Kadapa Town, in the village fields of Nagarajupalle in Sy.No.158/2, an extent of measuring East-West: on North 97 links, East-West: on South 90 links, North-South: on East West 17 links, North-South: on West 15 links, within these boundaries an extent of 72.6 Sq.Yards and in it a Room No.6 bearing D.No.1/441/2, and bounded by East: R.S.Road of RTC Bus stand-LIC, West: Property of Madhukar Reddy, North: Property of Suman, South: Property of Prabhavathi,within the limits of Municipal Corporation of Kadapa.

//By Order of the Court//
J.VENKATA SUBBA REDDY
MADDU RAMESH, B.Tech., LL.B.,
Advocates,
Kadapa City. Cell:905 9510001.